Toppersnotes®
Unleash the topper in you

# APPSC

## Group - II

Andhra Pradesh Public Service Commission

Volume - 3

**భారతీయ ఆర్థిక వ్యవస్థ (Indian Economy)**

SIERRA INNOVATIONS

# സൂചിക


| S.N. | Content | P.N. |
|---|---|---|
| | **భారతదేశ ఆర్థికవ్యవస్థ (Indian Economy)** | |
| 1. | అర్థశాస్త్రం - మౌళిక భావనలు | 1 |
| 2. | జాతీయాదాయం | 7 |
| 3. | ఆర్థిక వృద్ధి – ఆర్థికాభివృద్ధి | 17 |
| 4. | పంచవర్ష ప్రణాళికలు -నీతి అయోగ్ | 35 |
| 5. | నూతన ఆర్థిక సంస్కరణలు 1991 | 45 |
| 6. | పేదరికం | 49 |
| 7. | నిరుద్యోగం | 54 |
| 8. | ద్రవ్యోల్బణం | 56 |
| 9. | ద్రవ్యవిధానం | 64 |
| 10. | కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ - విశ్లేషణ | 69 |
| 11. | పన్నులు | 74 |
| 12. | కోశ విధానం - ప్రాముఖ్యత | 89 |
| 13. | ద్రవ్యం, బ్యాంకింగ్, మూలధన మార్కెట్ | 95 |
| 14. | వ్యవసాయ రంగం | 121 |
| 15. | ఆహార భద్రత | 158 |
| 16. | పారిశ్రామిక రంగం | 160 |
| 17. | రవాణా పర్యాటక రంగం | 188 |
| 18. | ప్రభుత్వ పథకాలు | 198 |
| 19. | విదేశీ వర్తకవిధానం | 204 |
| 20. | ముఖ్యమైన నివేదికలు -ప్రచురణ సంస్థలు | 220 |
| 21. | చాప్టర్ వైజ్ ప్రాక్టీస్ ప్రశ్నలు -జవాబులు | |

# 1 CHAPTER

# అర్థశాస్త్రం – మౌళిక భావనలు (Economics – Basic Concepts)

ఆర్థిక కార్యకలాపాలన్నింటికి మూలం మానవుని కోరికలు. సమాజంలో, మానవులు వారి కోర్కెలను సంతృప్తిపరుచుకోవడానికి వివిధ రకాల వస్తువులను, సేవలను ఉపయోగిస్తారు. వస్తువులు లేదా సేవలు కొనుగోలు చేయడానికి వారికి ద్రవ్యం అవసరం. ఆ ద్రవ్యాన్ని పొందడం కోసం ప్రజలు వివిధ రకాల ఆర్థిక కార్యకలాపాలు చేస్తారు.

**అర్థశాస్త్ర నిర్వచనాలు :**

మన చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తే ప్రజలు వ్యవసాయం, వ్యాపారం, వాణిజ్యం, పరిశ్రమలు లాంటి విభిన్న కార్యకలాపాలలో నిమగ్నమై ఉండటం గమనించవచ్చు. ఈ కార్యకలాపాల వెనుక ఉన్న ఉద్దేశం తన కోర్కెలను తీర్చుకోవడం కోసం ద్రవ్యాన్ని సంపాదించడం. అందుకోసం చేసే కార్యక్రమాలను ఆర్థిక కార్యకలాపాలు అంటారు. ఈ ఆర్థిక కార్యకలాపాలే అర్థశాస్త్ర అధ్యయనాంశాలు.

**'అర్థశాస్త్ర నిర్వచనాలు**

1. ఆడమ్ స్మిత్ సంపద నిర్వచనం
2. మార్షల్ సంక్షేమ నిర్వచనం
3. లయోనల్ రాబిన్స్ కొరత నిర్వచనం
4. ఆచార్య సామ్యూల్సన్ వృద్ధి నిర్వచనం

**1. ఆడమ్ స్మిత్ సంపద నిర్వచనం:**

ఆడమ్ స్మిత్ మొదలుకొని సాంప్రదాయ ఆర్థికవేత్తలు అర్థశాస్త్రాన్ని సంపద శాస్త్రంగా నిర్వచించారు.

సంపద స్వభావం, దాని ఉత్పత్తి, పంపిణీకి సంబంధించిన సూత్రాలను అధ్యయనం చేయడమే అర్థశాస్త్ర లక్ష్యం అని జె.యస్.మిల్ నిర్వచించాడు.

'సంపదకు సంబంధించిన పరిజ్ఞానం అర్థశాస్త్రం' అని వాకర్ నిర్వచించాడు..

**సంపద నిర్వచనంలోని ముఖ్య లక్షణాలు :**

మానవుని ఆర్థిక కార్యకలాపాల ముఖ్యోద్దేశం సంపదను ఆర్జించడం.

సంపద అంటే ఉత్పత్తి చేయబడిన వస్తువులు,

మరింతగా సంపదను పోగు చేసుకోవడమే మానవుని స్వార్థపరమైన ఆలోచన.

**2. మార్షల్ శ్రేయస్సు నిర్వచనం:**

మార్షల్ ఉద్దేశంలో 'దైనందిన కార్యకలాపాల్లో మానవ ప్రవర్తన గురించి అధ్యయనం చేసేది రాజకీయ అర్థశాస్త్రం; శ్రేయస్సును సాధించడం కోసం వ్యక్తి, సమాజం ప్రవర్తనను గురించి అధ్యయనం చేస్తుంది. ఈ విధంగా ఒక వైపు సంపదను గురించి అధ్యయనం చేస్తూ మరొకవైపు అధిక ప్రాధాన్యమైన మానవుని గురించి అధ్యయనం చేస్తుంది మార్షల్ నిర్వచనం.

**సంక్షేమ నిర్వచనం ముఖ్య లక్షణాలు :**

మార్షల్ 'రాజకీయ అర్థశాస్త్రం' అనే పదానికి బదులు అర్థశాస్త్రం అనే పదాన్ని భౌతిక శాస్త్రంతో పోల్చడానికి ఉపయోగించాడు. నిరంతరం మారుతున్న మానవ స్వభావాన్ని పరిశీలిస్తున్నప్పటికీ అర్థశాస్త్రం ఒక విజ్ఞాన శాస్త్రంగా భావించారు.

రాజకీయ, సామాజిక, మత సంబంధమైన విషయాలతో సంబంధం లేని కేవలం మానవుని ఆర్థిక విషయాలనే అధ్యయనం చేస్తుంది. మానవ సంక్షేమాన్ని పెంపొందింపజేయడానికి అవసరమైన భౌతిక సంపదను సముపార్జించడంలో వ్యక్తి, సమాజం ప్రవర్తనను అధ్యయనం చేస్తుంది.

సంక్షేమాన్ని పెంపొందింపజేసే మానవ కార్యకలాపాలను గురించి మాత్రమే మార్షల్ నిర్వచనం పరిగణిస్తోంది.

మానవునికి, మానవ శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇస్తూ సంపద అనేది మానవుని సంక్షేమాన్ని పెంపొందింపజేసే సాధనంగా పేర్కొన్నాడు.

**3. లయనల్ రాబిన్స్ కొరత నిర్వచనం:**

1932 లో రాబిన్ An Essay on the Nature and Significance of Economic Science ప్రచురించే వరకు మార్షల్ నిర్వచనం ప్రముఖ పాత్ర వహిస్తూ వచ్చింది. పూర్వ నిర్వచనాల్లో లోటుపాట్లను, అసంపూర్ణతలను హేతుబద్ధంగా వెలికితీస్తూ రాబిన్స్ కొత్త నిర్వచనాన్ని ప్రతిపాదించాడు.

రాబిన్ మాటల్లో 'ప్రత్యామ్నాయ ప్రయోజనాలు కలిగిన పరిమిత వనరులకు, అపరిమిత కోరికలకు మధ్య మానవుని ప్రవర్తనను గురించిన అధ్యయనమే అర్థశాస్త్రం'.

**కొరత నిర్వచనపు ముఖ్య లక్షణాలు:**

మానవుని కోరికలు అపరిమితం: అనుదిన జీవితంలో అనేక కోరికలను తీర్చుకుంటూ ఉంటాం. ఒక కోరిక తీరిన వెంటనే మరి కొన్ని కోరికలు పుడతాయి. అందువల్ల కొన్ని అత్యవసరమైన కోరికలను మాత్రమే తీర్చుకోవలసి ఉంటుంది.

వనరులు పరిమితం : కోరికలను తీర్చుకోవటంలో అందుబాటులో ఉన్న వనరులు పరిమితం. ఇలాంటి పరిమితమైన వనరులతో అపరిమితమైన కోరికలను తీర్చుకోవడంలో ఆర్థిక సమస్యలు ఉత్పన్నమవుతాయి.

వనరులకు ప్రత్యామ్నాయ ప్రయోజనాలు : వనరులు పరిమితమైనవే కాకుండా ప్రత్యామ్నాయ ప్రయోజనాలు కలిగి ఉంటాయి.

ఉదా. గృహాలలో, పరిశ్రమల్లో విద్యుత్ వినియోగించబడుతుంది. వరి లేదా గోధుమలను పండించడానికి భూమిని ఉపయోగించవచ్చు. ఒక కోరికను తీర్చుకోవడానికి పరిమితమైన వనరులను ఉపయోగిస్తే ఇతర కోరికలను తీర్చుకొనే విషయంలో వనరులు తక్కువ పరిమాణంలో అందుబాటులో ఉంటాయి. ప్రత్యామ్నాయ ఉపయోగాల మధ్య మానవుడు 'ఎంపిక చేసుకోవలసి ఉంటుంది.

మానవుడు కోరికల మధ్య ఎంపిక చేసుకోవలసి ఉంటుంది.

**4. సామ్యూల్సన్ వృద్ధి నిర్వచనం:**

సామ్యూల్సన్ నిర్వచనం ప్రకారం 'వర్తమాన భవిష్యత్ వినియోగానికి ప్రత్యామ్నాయ ప్రయోజనాలున్న వనరులతో ద్రవ్యాన్ని ఉపయోగించి గాని, ఉపయోగించకుండా గాని వివిధ వస్తువులను ఉత్పత్తి చేసి, పంపిణీ చేయడంలో మానవుడు, సమాజం ఏ విధంగా ఎంపిక చేస్తారో అధ్యయనం చేసేది అర్థశాస్త్రం'.

**ముఖ్యాంశాలు:**

సామ్యుల్సన్ నిర్వచనంలో ముఖ్యాంశాలను ఈ క్రింది విధంగా పేర్కొనవచ్చు.

1. రాబిన్స్ నిర్వచనం లాగా, ఈ నిర్వచనం కూడా వనరులు పరిమితంగా ఉండటమే కాకుండా వివిధ రకాల ఉపయోగాలు కలిగి ఉంటాయని తెలుపుతుంది.
2. వర్తమాన, భవిష్యత్ వినియోగం, ఉత్పత్తి, పంపిణీలను గురించి వివరిస్తుంది. అందువల్ల ఇది చలన స్వభావం కలిగింది.
3. చలన వ్యవస్థలో ఎంపిక సమస్యను గురించి ఈ నిర్వచనం చర్చిస్తుంది. ఈ నిర్వచనం అర్థశాస్త్ర పరిధిని విస్తృతపరిచింది.
4. రాబిన్స్ నిర్వచనం కంటే సామ్యూల్సన్ నిర్వచనం మెరుగైంది. ఎందుకంటే వనరుల కొరత అనే అంశం నుంచి ఆదాయం, ఉత్పత్తి, ఉద్యోగిత ఆ తరువాత ఆర్థిక వృద్ధి లాంటి సమస్యల చర్చకు దారితీసింది.

**సూక్ష్మ అర్థశాస్త్రం:**

'మైక్రాస్' అనే గ్రీకు పదం నుంచి సూక్ష్మ అర్థశాస్త్రం ఉద్భవించింది. ఈ విధంగా చిన్న భాగాల అధ్యయనం సూక్ష్మ అర్థశాస్త్రం. ఆర్థిక సంబంధమైన లేదా నిర్ణయాత్మకమైన విభాగాల పనితీరును ప్రత్యేకించి అధ్యయనం చేసేదే 'సూక్ష్మ అర్థశాస్త్రం'.

ఆచార్య మార్షల్ సూక్ష్మ అర్థశాస్త్రాన్ని వాడుకలోకి తెచ్చాడు. ఇది సంపూర్ణోద్యోగిత, 'ఉపాంత విశ్లేషణ' అనే ప్రమేయాలపై ఆధారపడి ఉంది. సూక్ష్మ అర్థశాస్త్రంలో మూడు ప్రధాన విషయాలను గురించిన చర్చ ఉంటుంది. అవి:

1) వస్తు సేవల ధర నిర్ణయం

2) కారకాల ధర నిర్ణయం

3) సంక్షేమ సిద్ధాంతాలు లాంటివి.

సూక్ష్మ అర్థశాస్త్రాన్ని 'ధరల సిద్ధాంతం' అని కూడా పిలుస్తారు. ఎందుకంటే వస్తు మార్కెట్లోను, కారకాల మార్కెట్లోను ధర ఏ విధంగా నిర్ణయింపబడుతుందో విచారిస్తుంది.

సూక్ష్మ, స్థూల అర్థశాస్త్రాల మధ్య తేడాలు

**సూక్ష్మ అర్థశాస్త్రం**

1. సూక్ష్మ అనే పదం 'మైక్రో" అంటే చిన్నది అనే గ్రీకు పదం నుంచి ఉద్భవించింది
2 ఆర్థిక వ్యవస్థలో వ్యక్తిగత భాగాలను గురించి అధ్యయనం చేస్తుంది.
3. దీనిని ధరల సిద్ధాంతం అని కూడా అంటారు.
4. వస్తు సేవల మార్కెట్ లో కారకాల మార్కెట్ లో ధర నిర్ణయం గురించి వివరిస్తుంది.
5. డిమాండ్, సప్లయ్ పై ఆధారపడే ధరల యంత్రాంగంపై అర్థశాస్త్రం ఆధారపడి ఉంది.

**స్థూల అర్థశాస్త్రం**

1 స్థూల అనే పదం 'మాక్రోస్' అంటే పెద్దది అనే గ్రీక్ పదం నుంచి జనించింది.
2. ఆర్థిక వ్యవస్థ మొత్తాన్ని అధ్యయనం చేస్తుంది.
3. ఆదాయ, ఉద్యోగితా సిద్దాంతం అని కూడా పిలుస్తారు.
4. జాతీయాదాయం, సమిష్టి ఉద్యోగిత, సమిష్టి పొదుపు, పెట్టుబడి, సాధారణ ధరల స్థాయి, ఆర్థికాభివృద్ధి మొదలైన అంశాలను చర్చిస్తుంది.
5. సమిష్టి డిమాండ్, సమిష్టి సప్లయ్ ప్రాతిపదికగా స్థూల అర్థశాస్త్రం ఉంటుంది

**ఉచిత, ఆర్థిక వస్తువుల మధ్య ఉన్న తేడాలు**

ఉచిత వస్తువులు

1 ఇవి ప్రకృతి బహూకరించినవి
2. వీటి సప్లయ్ సమృద్ధిగా ఉంటుంది
3. వీటికి ధర ఉండదు
4. వీటికి ఉత్పత్తి వ్యయం ఉండదు
5. ఉపయోగితా విలువ ఉంటుంది. కాని వినిమయ విలువ ఉండదు.
6. వీటి విలువలు జాతీయాదాయంలో చేర్చబడవు.

**ఆర్థిక వస్తువులు**

1. మానవుడిచే తయారుచేయబడినవి
2. డిమాండ్ కంటే సప్లయ్ ఎప్పుడూ తక్కువగా ఉంటుంది.
3. వీటికి ధర ఉంటుంది.
4. వీటికి ఉత్పత్తి వ్యయం ఉంటుంది.
5. ఉపయోగితా విలువ, వినిమయ విలువ రెండూ ఉంటాయి.
6. వీటి విలువలు జాతీయాదాయంలో చేర్చబడతాయి.

## ఆర్థిక వ్యవస్థ - రకాలు (TYPES OF ECONOMY)

మానవుని కోరికలు అపరిమితాలు. భూమిపైగల సమస్థ జీవరాశులలో అంతులేని కోరికలతో తమ జీవితం కొనసాగిస్తున్న ఏకైక జాతి మానవజాతి. కోర్కెలను తీర్చుకొనుటకు వస్తుసేవలు ఉత్పత్తి అవసరం. వస్తుసేవల ఉత్పత్తిలో వివిధ రకాల వినూత్న మార్గాలు అన్వేషించబడ్డాయి. ఒకవైపు లాభార్జన, మరొకవైపు సుఖవంతమైన జీవనంకోసం మానవుడు ఒక ఆర్థిక వ్యవస్థను రూపొందించుకోవలసిన అవసరం ఏర్పడింది. ముఖ్యంగా ఇంగ్లాండ్ లో సంభవించిన పారిశ్రామిక విప్లవం ఆర్థికవ్యవస్థల యొక్క అవసరాన్ని మరింతగా పెంపొందించింది.

నేడు ప్రపంచవ్యాప్తంగా వివిధ రకాల ఆర్థికవిధానాలు లేదా ఆర్థిక వ్యవస్థలు పనిచేస్తున్నాయి. పెట్టుబడిదారీ, సామ్యవాదం, కమ్యూనిజం, మావోయిజం, మిశ్రమ ఆర్థికవ్యవస్థ, నెహ్రూ సామ్యవాదరీతి వ్యవస్థ మొదలగు అనేక ఆర్థికవ్యవస్థలు రూపొందించబడ్డాయి. వీటిలో ప్రధానంగా పెట్టుబడిదారీ, సామ్యవాద, మిశ్రమ ఆర్థికవ్యవస్థలు విస్తరించడం జరిగింది. ప్రతీ ఆర్థికవిధానాలలోని లాభాలు మరియు నష్టాలు వుంటాయి. తమదేశ అవసరాలకు తగినట్లుగా రాజకీయ, సామాజిక కోణములో పరిశీలించి ప్రభుత్వాలు ఆర్థికవిధానాలను ఎంపికచేస్తున్నాయి.

నేడు ప్రపంచవ్యాప్తంగా మిశ్రమ ఆర్థికవ్యవస్థ అత్యంత ప్రాచుర్యం పొందటం గమనించవచ్చు. పశ్చిమదేశాలు పెట్టుబడిదారీ విధానాలు అనుసరిస్తున్నప్పటికీ పరిమిత స్థాయిలో ప్రభుత్వ జోక్యముతో కూడిన మిశ్రమ విధానాలను కూడా అనుసరిస్తున్నాయి.

**ఆర్థిక వ్యవస్థను 3 రకాలు విభజించారు :**

(1) పెట్టుబడిదారీ వ్యవస్థ -స్వేచ్ఛయుత విధానం

(2) సామ్యవాద, కమ్యూనిస్ట్ ఆర్థికవ్యవస్థ- కేంద్రీకృత విధానం

(3) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ - పరిమిత నియంత్రణ విధానం

**1. పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ**

Adam smith రచనలు, England లోని పారిశ్రామిక విప్లవం ఫలితంగా ఈ వ్యవస్థ అభివృద్ధి చెందింది. ప్రధాన లక్షణాలు :

1) వస్తు సేవల ఉత్పత్తి బాధ్యత Pvt వారికి కేటాయింపు.
2) ఉత్పత్తికారకాలు ప్రైవేటు (pvt) వారి నియంత్రణలో ఉంటాయి.
3) ప్రభుత్వ జోక్యం ఉండదు.
4) ఉత్పత్తి లక్ష్యం లాభాలు పొందుట.
5) డిమాండ్, సప్లై ఆధారంగా ధరలు నిర్ణయించబతాయి. (J.B.Say 'Market Law' - Every supply creates its own demand)
6) మార్కెట్ ఆర్థిక వ్యవస్థ అని కూడా వ్యవహరిస్తారు.
7) ఆస్తులను కూడబెట్టుకునే స్వేచ్ఛ ఉంటుంది.
8) ప్రణాళికలను అమలు చేయరు. (No Plans)

Eg : USA, యూరప్ లోని అధికశాతం దేశాలు. 100% పెట్టుబడిదారీ విధానాలు అనుసరించు దేశాలు ప్రపంచంలో లేవు.

**2. సామ్యవాద, కమ్యూనిస్ట్, ఆర్థిక వ్యవస్థ**

జర్మనీకు చెందిన కార్ల్ మార్క్స్ ప్రభావంతో ఏర్పడినాయి

**ప్రధాన లక్షణాలు :**

1) వస్తుసేవల ఉత్పత్తి బాధ్యత ప్రభుత్వం నిర్వహిస్తుంది.
2) ఉత్పత్తికారకాలు ప్రభుత్వ నియంత్రణలో ఉంటాయి.
3) ప్రభుత్వ జోక్యం ఉంటుంది.
4) ఉత్పత్తి లక్ష్యం ప్రజా సంక్షేమం.
5) ప్రభుత్వమే ధరలను నియంత్రిస్తుంది.
6) ప్రభుత్వ ఆర్థిక వ్యవస్థ అందురు.
7) ఆస్తులు కూడబెట్టుటపై స్వేచ్ఛ ఉండదు.
8) కేంద్రీకృత ప్రణాళికలను అమలు చేస్తారు.
9) ప్రభుత్వ నియంత్రణలో వర్తకం జరుగుతుంది.
10) నియంతృత్వ ప్రభుత్వాలుంటాయి.

**భారత ఆర్థిక వ్యవస్థ - లక్షణాలు**

ప్రపంచ వ్యాప్తంగా తలసరిజాతీయాదాయం ఆధారంగా దేశాల ఆర్థికాభివృద్ధి కొలవబడుతోంది. అత్యధిక తలసరి స్థూల జాతీయాదాయం గల దేశాలు అభివృద్ధి చెందిన దేశాలుగా, తక్కువ తలసరి జాతీయాదాయం గల దేశాలు అభివృద్ధి చెందుతున్న దేశాలుగా పరిగణించబడుతున్నాయి. ఆ విధంగా భారతదేశం అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పరిగణించబడుతోంది. ఆ అభివృద్ధి చెందుతున్న దేశాల మౌలిక లక్షణాలైన వ్యవసాయ ప్రాధాన్యత, పేదరికం, నిరుద్యోగం, అధిక జనాభా, మూలధనం కొరత, నిరక్షరాస్యత, అల్పస్థాయి జీవన ప్రమాణం, ద్వంద్వ ఆర్థికవ్యవస్థ మొదలైనవి భారతదేశ మౌళిక లక్షణాలుగా ఇంకా కొనసాగుతూనే వున్నాయి.

**అల్ప తలసరి జాతీయాదాయం:**

స్వాతంత్ర్యం సిద్ధించిన నాటికి భారతదేశ ఆర్థిక వ్యవస్థ క్షీణదశలో ఉంది. 1951 నుంచీ ఆర్థిక ప్రణాళికలు అమలు జరుపుతూ అభివృద్ధి చెందుతూ వస్తోంది

**అల్ప మానవాభివృద్ధి:** ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 1990 నుంచి ప్రతి సంవత్సరం మానవాభివృద్ధి నివేదిక సమర్పిస్తుంది. మానవాభివృద్ధి సూచిక ద్వారా వివిధ దేశాలలో మానవాభివృద్ధి కొలవడం జరుగుతుంది. 2016 మానవాభివృద్ధి సూచిక ప్రకారం భారతదేశం విలువ 0.624. ప్రపంచంలో భారతదేశ స్థానం 131. ఇది మధ్యస్థాయి మానవాభివృద్ధికి సూచిస్తుంది. ఆయుర్దాయం, అక్షరాస్యత, బడి నమోదు రేటు, తలసరి స్థూల జాతీయోత్పత్తి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఈ సూచిక నిర్మించబడుతుంది.

**వ్యవసాయ ప్రాధాన్యత :** అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల మౌలిక లక్షణాలలో వ్యవసాయ ప్రాధాన్యత ఒకటి. ఆర్థికాభివృద్ధి ప్రక్రియలో ప్రాధాన్యత క్రమేణ మొదట వ్యవసాయరంగం నుంచి పరిశ్రమల రంగానికి, తర్వాత పరిశ్రమల రంగం నుండి సేవారంగానికి మారుతుంది. భారతదేశం ప్రణాళికాబద్ధమైన ఆర్థికాభివృద్ధి ప్రక్రియ ప్రారంభమయి 75 సంవత్సరాలయినా ఇప్పటికీ వ్యవసాయరంగం ప్రాధాన్యత కొనసాగుతున్నది. ఈ రంగం ప్రాధాన్యతను నిర్ణయించే ప్రధాన అంశాలు రెండు.

అవి:-

(ఎ) స్థూల దేశీయ ఉత్పత్తిలో వాటా,

(బి) మొత్తం శ్రామిక ఉద్యోగితలో వాటా.

**స్థూల జాతీయోత్పత్తిలో వాటా:** అభివృద్ధి చెందిన దేశాలలో స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయరంగ వాటా చాలా తక్కువగా వుంటుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఎక్కువగా వుంటుంది. అమెరికాలో 2% కన్నా తక్కువ, యూరోపియన్ దేశాలలో 3% కన్నా తక్కువ, చైనా సుమారు 7% వుండగా, భారతదేశములో ఈ రంగాల వాటా సుమారు 17%గా కలదు.

**శ్రామిక ఉద్యోగితలో వాటా:** శ్రామిక జనాభాలో వ్యవసాయరంగంపై ఆధారపడేవారు 1951లో 72% వుండగా, నేటికీ సుమారు 46% కలరు. గడిచిన ఏడు దశాబ్దాలలో సాపేక్షంగా వ్యవసాయరంగం తగ్గుతూ వస్తున్నప్పటికీ స్థూల జాతీయోత్పత్తిలో 17.4 శాతం, మొత్తం ఉద్యోగితలో 46% శాతంతో వ్యవసాయ రంగ వాటాతో, ఈనాటికీ భారతదేశం వ్యవసాయ ప్రాధాన్యత కలిగిన ఆర్థికవ్యవస్థగా కొనసాగుతోంది

NOTE: సామ్యవాదంతో పోల్చితే కమ్యూనిజం కఠినంగా ఉంటుంది. వ్యక్తిస్వేచ్ఛను పూర్తిగా తొలగించి PVT రంగమును నిషేధిస్తారు.

సోషలిజం, కమ్యూనిజం అంతిమ లక్ష్యం “సమసమాజ స్థాపన”

**3) మిశ్రమ ఆర్థిక వ్యవస్థ**

సామ్యవాద మరియు పెట్టుబడీదారీ విధానాలలోని అనుకూల అంశాలను కలుపుతూ ఈ వ్యవస్థ ఏర్పడింది.

1948 మొదటిసారి France మిశ్రమ ఆర్థిక వ్యవస్థను అమలు చేసింది. జె.ఎమ్. కీన్స్ ఈ విధానాలను సమర్థించారు.

1948 ఇండియా మిశ్రమ ఆర్థిక వ్యవస్థను ప్రవేశపెట్టింది.

**ప్రధాన లక్షణాలు**

1) ప్రభుత్వ, ప్రైవేటు రంగాలు పరస్పరం సహకరించుకుంటాయి
2) వ్యక్తిగత స్వేచ్ఛ ఉంటుంది. (కొన్ని షరతులు)
3) ఆస్తులను కూడబెట్టుకునే స్వేచ్ఛ
4) ప్రణాళికాయుత ఆర్థిక విధానాలు.
5) ఉత్పత్తి లక్ష్యం లాభముతో కూడిన శ్రేయస్సు
6) లాభము కన్నా శ్రేయస్సుకు ప్రాధాన్యత
7) ముఖ్యమైన వస్తువుల ధరలను ప్రభుత్వం నిర్ణయిస్తుంది.
8) సాధారణ వస్తువుల ధరలు డిమాండ్, సప్లై లేదా మార్కెట్ శక్తుల ఆధారంగా నిర్ణయం
9) ఆర్థిక అసమానతలు, ప్రాంతీయ అసమానతలను తగ్గించుటకు విధానాలు అమలు చేస్తారు.
10) ప్రజాస్వామ్య ప్రభుత్వాలు ఉంటాయి.

ఉదా : రష్యా, ఇండియా, ఫ్రాన్స్, ,స్వీడన్, జర్మనీ

**ఆదాయ వ్యత్యాసాలు :** భారతదేశంలో కుటుంబాల మధ్య ఆదాయ వ్యత్యాసాలు చాలా ఎక్కువ. వీటికి ప్రధాన కారణాలు పేదరికం, నిరుద్యోగిత, అనేక పథకాల ద్వారా ఈ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చేస్తున్న కృషి ఫలితంగా కొంతవరకు ఆదాయ వ్యత్యాసాలు తగ్గాయని చెప్పవచ్చు.

**మూలధనం కొరత :** ఒక దేశం అభివృద్ధి చెందాలంటే భారీగా మూలధనం కావాలి. కానీ అభివృద్ధి చెందుతున్న దేశంలో మూలధనం కొరత అధికంగా వుంది. అభివృద్ధికి పెద్ద అవరోధంగా ఉంటుంది. అల్పాభివృద్ధి చెందిన దేశంలో నిరుద్యోగిత, పేదరికం, ఆదాయ అసమానతలు ఎక్కువ.

Unleash the topper in you

**మానవ రూప మూలధనం నాణ్యత లోపం:** అభివృద్ధి చెందుతున్న దేశాలలో మనకు మానవ రూప మూలధనం నాణ్యత చాలా తక్కువ స్థాయిలో వుంటుంది. నిరక్షరాస్యత ప్రధాన లోపం, శ్రామిక నైపుణ్యాలు అలవర్చుకోవడానికి, సమర్థవంతంగా ఉపయోగించుకోవడానికి కనీసం ప్రాథమిక విద్య అయినా ఉండాలి. గ్రామ ప్రాంతాలలో నిరక్షరాస్యత చాలా ఎక్కువగా వుంటుంది. దీనివల్ల మూఢాచారాలు, మూఢనమ్మకాలు ఎక్కువ. శాస్త్రీయ దృక్పథం ఉండదు.

**నైపుణ్య లేమి :** భారతదేశంలో ప్రతి సంవత్సరం 15 మిలియన్ల మంది యువకులు/ యువతులు శ్రామిక శక్తిలో చేరుతున్నారు. వారిలో 75 శాతం మందికి ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలు ఉండడం లేదు. 2022 నాటికి 70 మిలియన్ల మంది నిపుణులైన శ్రామికులకు డిమాండ్ వుంది.

**జీవన ప్రమాణాల స్థాయి :** అభివృద్ధి చెందుతన్న దేశాలలో పేదరికం వల్ల జనాభాకు పౌష్ఠికాహారం లోపం ఎక్కువ. మాంసకృత్తుల వినియోగం తక్కువ. భారతదేశంలో హరిత విప్లవం తర్వాత ఆహార ధాన్యాల ఉత్పత్తి బాగా పెరిగి దినసరి తలసరి లభ్యత 1951లో 334 గ్రామాల నుంచి 2017లో 452 గ్రామాలకు పెరిగింది. గృహవసతి, త్రాగునీరు, విద్యుత్తు, నాణ్యమైన విద్య, చౌకగా వైద్యము వంటి కనీస సదుపాయాలు కూడా లేని ప్రజలు కోట్లలో కలరు.

# 2 CHAPTER

# జాతీయాదాయం (National income)

పిగూ : ద్రవ్యంతో కొలవడానికి వీలైన ఆదాయంతో విదేశాల నుండి వచ్చే ఆదాయంతో సహా సంఘానికి ప్రాప్తించే ఆదాయమే జాతీయాదాయం.

ఫిషర్ : తుది వినియోగదారుల భౌతిక లేదా మానవ పరిసరాల నుండి పొందే సేవల సముదాయమే జాతీయాదాయం.

సైమన్ కుజ్ నట్స్ : దేశంలోని ఉత్పాదక వనరుల ద్వారా జనితమైన, ఏటా తుది వినియోగదారులను చేరే వస్తుసేవల మొత్తం నికర విలువను లేదా మూలధనానికి జత చేయబడే నికర విలువను జాతీయాదాయం అంటారు.

CSO : ఒక ఆర్థిక సం॥ కాలంలో వేతనాలు, భాటకం, వడ్డీ, లాభాల రూపంలో ఒక దేశీయులు సృష్టించే ఉత్పత్తి కారకాల ఆదాయాన్ని జాతీయాదాయం అందురు.

**భారతదేశంలో జాతీయ ఆదాయ అంచనాలు ప్రారంభం:**

**దాదాభాయ్ నౌరోజీ:** భారతదేశంలో జాతీయ ఆదాయ అంచనాల రంగంలో ఆయన మార్గదర్శకుడు. 1876లో ఆయన మొదటిసారిగా అంచనా వేయడానికి ప్రయత్నించారు. ఈయన 1868 సంవత్సరానికి సంబందించిన జాతీయ ఆదాయ అంచనాలు తయారుచేసారు .

ఆ తరువాత 1899లో విలియం డిగ్బే, ఫిండ్లీ షిరాస్ (1911,1921,1931),. కె.టి. షా (1921), కంబట్ట (1921), మరియు ఆర్.సి. దేశాయ్ (1931-40), చాలా మంది జాతీయ ఆదాయాన్ని లెక్కించినట్లే. 1931-. 32 మొదటిసారి వి.కె.ఆర్.వి.రావు జాతీయ ఆదాయం అంచనావేశారు.వీరంతా వ్యక్తిగతంగా కృషిచేయడం వలన ఎక్కువ ప్రాంతాలకు సంబందించిన సమాచారం సేకరించకపోవడం వలన ఈ అంచానాలు సృష్టంగా లేవు .

**జాతీయాదాయం కమిటీ :** ఒక నిర్ధిష్ట కాలంలో ఒక వస్తువును 2 సార్లు విలువను లెక్కించకుండా ఉత్పత్తి చేయబడిన అన్ని వస్తువుల విలువను అంచనా వేస్తే జాతీయాదాయం.

**జాతీయదదయ కమిటీ(NIC-National Income Committee):**

1949 ఆగష్టు 4 భారతప్రభుత్వం పి.సి. మహల్నోబిస్ అధ్యక్షతన నియామకం, డా.వి.కె.ఆర్.బి.రావు, డి.ఆర్. గాడ్గిల్లు సభ్యులు సలహాదారులు - సైమన్ కుజ్ నట్స్,Dirkson, JRN Stome

జాతీయాదాయం అను భావనను అభివృద్ధి చేసిన ప్రముఖ ఆర్థికవేత్త సైమన్ కుజ్ నట్స్ .

ఈ కమిటీని High Powered Committe అందురు.

ఈ కమిటీని జాతీయాదాయం లెక్కింపులో Land Mark అందురు.

మొదటి నివేదిక 1951. చివరి నివేదిక 1954లో సమర్పణ, Base Year గా 1948-49 ని పరిగణిస్తూ జాతీయాదాయం రూ॥ 8710 కోట్లుగా, తలసరి ఆదాయం రూ॥ 225 లుగా లెక్కింపు.

**ఈ నివేదికలోని ముఖ్యాంశాలు :**

1. పశుపోషణ, అడవులు, మత్స్య పరిశ్రమతో కలిపి వ్యవసాయరంగం 1950-51 సంవత్సర కాలంలో జాతీయాదాయంలో సగం ఆదాయాన్ని సమకూర్చాయి.
2. మైనింగ్, నిర్మాణం, చేతివృత్తులలో కలిసిన పరిశ్రమల రంగం వాటా జాతీయాదాయంలో 1/6 వంతు మాత్రమే.
3. జాతీయాదాయంలో వాణిజ్యం, రవాణా, కమ్యూనికేషన్ల రంగం వాటా 1/6 వంతు మాత్రమే.
4. పరిపాలన, సొంత సేవలు, ఇండ్ల ఆస్తులు మొదలైన సేవలరంగం వాటా జాతీయాదాయంలో 15 శాతం.
5. ప్రభుత్వరంగం నికర స్వదేశీ ఉత్పత్తి విలువ 7.6 శాతంగా ఉంది. జాతీయాదాయం గణాంకాలలో తప్పులు సవరించడానికి 10 శాతంగా పరిగణించాలి.

## CSO (Central Statistics Office):

కేంద్ర గణాంక కార్యాలయము.

1949 National Statistical Unit ఏర్పాటు

పి.సి. మహల్ నోబిస్ జాతీయాదాయం లెక్కించుటకు ఒక ప్రత్యేక ప్రభుత్వ గణాంక సంస్థ ఉండాలని సిఫార్సు.

### ద్రవ్య ప్రవాహం

ఆర్థిక వ్యవస్థలో ద్రవ్య ప్రవాహాన్ని సూచిస్తుంది. ఇవి 2 రకాలు.

ఎ) ఆదాయ ప్రవాహం : ఉత్పత్తి కారకాలకు ప్రతిఫలంగా చెల్లించబడే భాటకం, వేతనం, వడ్డీ, లాభం, మిశ్రమ ఆదాయం.

బి) వ్యయ ప్రవాహం : గృహస్థులు అంతిమ వస్తుసేవలను కొనుగోలు చేయుటకు చేయు వ్యయం. సంస్థలకు ప్రవహిస్తుంది. ఇది గృహస్థుల నుండి సంస్థలకు ప్రవహిస్తుంది

Real Flow = Money Flow

ద్రవ్య లేదా ఆదాయ చక్రీయ ప్రవాహంను లోతుగా అర్థం చేసుకోవడానికి వివిధ Models గా విభజించవచ్చు.

1. 2-Sector Model
2. 2-Sector Model with Savings
3. 3 - Sector Model ఆర్థిక వ్యవస్థ
4. 4 - Sector Model ఆర్థిక వ్యవస్థ

GDP = Gross Domestic Product

NDP = Net Domestic Product

GNI = Gross National Income

NFIA = Net Factor Income from Abroad

NNP = Net National Product

NNI = Net National Income

PCI = Per Capita Income

### ప్రస్తుత ధరలు, స్థిరధరల విధానం :

GDP, NDP, GNP, NNP, PCI వంటి జాతీయాదాయ భావనలు లెక్కించునపుడు ప్రస్తుత ధరలు మరియు స్థిర ధరల మార్కెట్ ధరల ఆధారంగా దత్తాంశాలను లేదా వస్తుసేవల ఉత్పత్తి విలువను లెక్కిస్తారు. ఈ విధానమును అశాస్త్రీయ విధానము అంటారు. కారణం దేశ ఉత్పత్తికి అనుగుణంగా GDP విలువ లెక్కించబడదు.

ఈ నామమాత్రపు GDP ను ఆధార సంవత్సర ధరల వద్ద లెక్కించుట ద్వారా వాస్తవిక GDP పొందవచ్చు.

నామమాత్రపు GDP = ప్రస్తుత సంవత్సర వస్తుసేవల ఉత్పత్తి × ప్రస్తుత సంవత్సర మార్కెట్ ధరలు

వాస్తవిక GDP = ప్రస్తుత సంవత్సర వస్తుసేవల ఉత్పత్తి × ఆధార సంవత్సర ధరలు

### స్థూల దేశీయ ఉత్పత్తి:

ఒక ఆర్థిక సంవత్సర కాలంలో దేశ సరిహద్దులలో ఉత్పత్తి అయిన అంతిమ వస్తుసేవల విలువను స్థూలదేశీయ ఉత్పత్తి లేదా స్థూల దేశీయ ఆదాయం అంటారు.

**GDP లో ఉపరంగాలు :**

1) వ్యవసాయం
2) పశుసంపద
3) అటవీ ఉత్పత్తులు
4) మత్స్య సంపద
5) గనులు, త్రవ్వకాలు
6) రిజిస్టర్ పరిశ్రమలు
7) రిజిస్టర్డ్ కాని పరిశ్రమలు
8) విద్యుత్ ఉత్పత్తి, గ్యాస్ ఉత్పత్తి, పరిశ్రమలకు నీటి సరఫరా
9) నిర్మాణరంగం
10) వర్తకం, హోటల్, రెస్టారెంట్లు
11) రైల్వే రవాణా
12) ఇతర రవాణా మార్గాలు
13) కమ్యూనికేషన్
14) బ్యాంకింగ్-భీమా
15) రియల్ ఎస్టేట్ - ఇతర ఆర్థిక సేవలు
16) ప్రభుత్వ పరిపాలన
17) ఇతర సేవలు

**గమనిక:**

- 1 నుండి 5 వరకు ప్రాథమిక రంగం
- 1 నుండి 4 వరకు వ్యవసాయం, దాని అనుబంధ రంగాలు
- 6 నుండి 9 వరకు ద్వితీయ రంగం

- ✶ 5 నుండి 9 వరకు పారిశ్రామిక రంగం
- ✶ 10 నుండి 17 వరకు సేవారంగం | తృతీయ రంగం / అదృశ్యరంగం
- ✶ భౌగోళికంగా భారతదేశం అను భావనకు GDP లో ప్రాధాన్యత ఉంటుంది.
- ✶ Customs Act ప్రకారం సముద్రతీరం నుండి 200 నాటికల్ మైల్స్ వరకు గల ప్రాంతమును Exclusive Economic Zone (E.E.Z) అంటారు .
- ✶ రక్షణ, ఆర్థిక అంశాలలో E.E.Z ప్రాంతమును భౌగోళికంగా ఇండియాలో అంతర్భాగంగా గుర్తించాలి.
- ✶ ఉదా: ఈ ప్రాంతంలోని మత్స్యసంపద, ముడిచమురు, సహజవాయువు, ఖనిజాలు మొ||వి GDPలో భాగం.
- ✶ విదేశాలలోని ఇండియా రాయబారి కార్యాలయాలు కూడా దేశ భూభాగంలో అంతరభాగంగా గుర్తిస్తారు. ఇండియాలోని విదేశీ రాయబార కార్యాలయాలు, ఐక్యరాజ్యసమితి కార్యాలయాలు మినహాయించాలి.
- ✶ GDP లో జాతీయత అను అంశమునకు ప్రాధాన్యత ఉండదు.
- ✶ GDPను సంకుచిత భావన (Narrow concept) అంటారు. కారణం భౌగోళిక సరిహద్దులకు పరిమితమగుట.
- ✶ GDP ప్రత్యక్షంగా లెక్కించబడుతుంది. దీని ఆధారంగా GNP లెక్కించబడుతుంది.
- ✶ GVA = GVO-Intermediate Consumption
- ✶ వస్తుసేవల ఉత్పత్తి ప్రక్రియలో దీర్ఘకాలం పాటు పాల్గొనేయంత్రాలు, పరికరాలు, ఫ్యాక్టరీ భవనం, వాహనాలు మొదలగు వాటిపై చేసిన పెట్టుబడిని స్థిర పెట్టుబడి (Fixed capital) అంటారు.
- ✶ వినియోగించే కొలది Fixed Capital తరుగుదలను CFC అంటారు.
- ✶ జాతీయ ఆదాయం లెక్కించునపుడు GVA = GDP గా పరిగణించాలి. NVA = NDP గా పరిగణించాలి.
- ✶ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను లెక్కించినపుడు GVA = GSDP, NVA =NSDP
- ✶ GVA లెక్కించునపుడు ఒకసారి పరిగణించిన వస్తువును 2వ సారి పరిగనించరాదు. (No Duplication లేదా No Double Counting)
- ✶ GDP ను ప్రస్తుత ధరల వద్ద మరియు స్థిర ధరల వద్ద లెక్కించి ప్రకటిస్తారు. ప్రస్తుత ధరల విధానంలో ప్రధాన లోపం ధరల ప్రభావం లేదా ద్రవ్యోల్బణ ప్రభావం. కావున ప్రస్తుత ధరల వద్ద లెక్కించిన GDP ఆర్థిక ప్రగతిని విశ్లేషించుటకు ఉపయోగించరాదు.
- ✶ భారతదేశంలో మొదటిసారి Base Year గా 1948-49 గుర్తింపు.
- ✶ జిడిపి ప్రస్తుత మార్కెట్ ధరలు = ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి × ప్రస్తుత మార్కెట్ ధర
- ✶ జిడిపి స్థిరధరలు = ప్రస్తుత సంవత్సర ఉత్పత్తి × ఆధార సంవత్సరం ధర
- ✶ జిడిపి ప్రస్తుత మార్కెట్ ధరల ఆధారంగా మరియు కారక ధరల ఆధారంగా లెక్కిస్తారు. ప్రస్తుత ధరల వద్ద లెక్కించిన జిడిపిను నామమాత్రపు జిడిపి (Nominal GDP), కారకధర ఆధారంగా Base year ధరలను ఉపయోగిస్తే వాస్తవిక జిడిపి (Real GDP) అంటారు
- ✶ GDP
- ✶ MP = ప్రస్తుత ధరల ఆధారంగా లెక్కించిన GDP (Nominal)
- ✶ MP GDP
- ✶ Fc= ఆధార సంవత్సరం కారక ధరల ఆధారంగా లెక్కించిన (GDP Real)
- ✶ నికర దేశీయ ఉత్పత్తి / ఆదాయం (NDP-NET Domestic Product)
- ✶ స్థూలదేశీయ ఉత్పత్తి నుండి తరుగుదల మినహాయిస్తే నికర దేశీయ ఉత్పత్తి లభించును.
- ✶ జిడిపి మరియు ఎన్డిపికు మధ్య ప్రధాన తేడా - తరుగుదల.
- ✶ అంతిమ వస్తుసేవలను అందించుటకు యంత్రాలు, పరికరాలు ఉపయోగించుట వలన వాటి సామర్థ్యంలో ఏర్పడు క్షీణతను తరుగుదల అంటారు (Depreciation)

- కలుపబడిన నికర విలువ (Net Value Added)
- వినియోగించబడ్డ స్థిరమూలధనం (Consumption of Fixed Capital)
- CFC ను తరగుదల (Depreciation) అని కూడా అంటారు.
- వస్తుసేవల ఉత్పత్తికి యంత్రాలు, పరికరాలు వినియోగించుట వలన విలువలో నమోదు చేయబడు క్షీణతను CFC లేదా తరుగుదల అంటారు.
- GVA మరియు NVAల మధ్య తేడా CFC
- NVAGVA - CFC GVANVA + CFC
- NDP = GDP - Dep GDP = NDP + Dep

**స్థూల జాతీయ ఉత్పత్తి:**

- ఒక ఆర్థిక సంవత్సర కాలంలో దేశ జాతీయులు (Normal Residents) ద్వారా అందించబడిన అంతిమ వస్తుసేవల విలువ.
- GNP ఒక విశాలమైన భావన - Broader Concept
- దేశ భౌగోళిక సరిద్దులకు ప్రాధాన్యత ఉండదు. జాతీయతకు ప్రాధాన్యత ఉంటుంది.
- ఆర్.బి.ఐ ప్రకారం Normal Residents అనగా
  1. దేశంలో నివసించు వారందరూ
  2. దేశ ప్రజలు విదేశాలకు వెళ్ళి వస్తుసేవలను అందించి ఒక సంవత్సరంలో తిరిగి రావాలి (1 సంవత్సరం మించితే Normal Residents )
  3. విదేశీయులు ఇండియాకి వచ్చి అంతిమ వస్తుసేవలను అందించి ఒక సంవత్సరం కన్నా ఎక్కువ కాలం ఇండియాలో నివసించు వారు (1 సంవత్సరం లోపు తమ దేశాలకు వెళితే Normal Residents కాదు)
  4. దేశీయ ప్రైవేటు కంపెనీలు, ప్రభుత్వ సంస్థలు కూడా Normal Residents
  5. ఇండియాకు చెందిన కంపెనీలు విదేశాలకు వెళితే ఒక సంవత్సర కాలంలో వారు ఇండియాకు పంపించిన లాభమును మాత్రమే జీఎన్పిలో పరిగణిస్తారు.
  6. ఇండియాలోని విదేశీ రాయబారి కార్యాలయాలు, ఐక్యరాజ్యసమితి, దాని అనుబంధ సంస్థలు, WTO, IMF, ILO, WHO మొదలైనవి Normal Residents కాదు.
  7. పై సంస్థలలో పనిచేసే విదేశీయులు 1 సంవత్సరం మించి ఇండియాలో విధులు నిర్వహిస్తే Normal Residents పరిగణించాలి.
  8. ఒక సంవత్సరం అను నిబంధన Place of Economic Interest ను సూచిస్తుంది.
  9. ఇండియాలో విదేశీ రాయబార కార్యాలయాలలో పనిచేసే భారతీయులు
  10. Normal Residents of India Nationals Living in India + Non Nationals Living in India
- GNP, GDP కు మధ్య వ్యత్యాసం NFIA (నికర విదేశీ కారక ఆదాయం)
- NFIA = R-P

**రాబడులు (R-Receipts):**

భారతదేశ ఉత్పత్తి కారకాలను విదేశాలలో ఉపయోగిస్తే వచ్చే కారక ఆదాయం (విదేశీ కరెన్సీ రాబడి) Normal Residents ద్వారా విదేశాల నుండి లభించిన రాబడులు

**చెల్లింపులు (P-Payments):**

విదేశీ ఉత్పత్తికారకాలను దేశంలో ఉపయోగిస్తే చెల్లించు కారక చెల్లింపులు ఇతర దేశ Normal Residents కు ఇండియాలో చెల్లించిన విదేశీ కరెన్సీ.

- NFIA- అనగా Receipts మరియు Payments మధ్యగల నికర నిల్వ.
- నికర జాతీయ ఉత్పత్తి / జాతీయ ఆదాయం
- జాతీయ ఆదాయంగా NNI ను గుర్తిస్తారు.
- NNI@FC ను వాస్తవిక జాతీయాదాయం అందురు.
- NNI@MP ను నామమాత్రపు జాతీయాదాయం అంటారు.
- తలసరి ఆదాయం లెక్కించుటకు NNI ని ఉపయోగిస్తారు.

- ✶ GNP మరియు NNP ల మధ్యగల ప్రధాన తేడా – Depreciation
- ✶ గమనిక: జాతీయాదాయం లెక్కించినపుడు Income originating method (ఆవిర్భవించి ఆదాయ పద్ధతి) మరియు Income Accuring Method (సిద్ధించే ఆదాయ పద్ధతి)లను ఉపయోగిస్తారు.
- ✶ భౌగోళిక సరిహద్దులకు పరిమితమై ఒక ఆర్థిక సంవత్సర కాలంలో వస్తుసేవల ఉత్పత్తికి లభించిన కారక ప్రతిఫల ఆదాయాలను ఆవిర్భవించే ఆదాయాలు అంటారు. ఉదా: GDDP, GSDP, GDP
- ✶ భౌగోళిక సరిహద్దులతో సంబంధం లేకుండా ఒక ఆర్థిక సంవత్సర కాలంలో దేశ జాతీయుల ద్వారా అందించబడిన వస్తుసేవలను ప్రతిఫలంగా పొందిన కారక ఆదాయాలను సిద్ధించే ఆదాయ పద్ధతి అంటారు. ఉదా: GNP

## GDP మరియు GNP మధ్య తేడా

### GDP

1. దేశ భౌగోళిక సరిహద్దులకు లోబడి ఉత్పత్తి అయిన అంతిమ వస్తు సేవల విలువ.
2. జి.ఎన్.పి.తో పోల్చితే సంకుచిత భావన.
3. భౌగోళిక ప్రాంతమునకు అధిక ప్రాధాన్యత.
4. విదేశీయులు ఇండియాలో చేసిన ఉత్పత్తి కూడా పరిగణిస్తారు.
5. దేశీయ కారక ఆదాయముల మొత్తమునకు సమానం.
6. విదేశీ కారక ఆదాయములు అంతర్భాగము కాదు.
7. సాధారణ భాషలో జాతీయ ఆదాయం అంటారు.
8. దేశ వనరుల ద్వారా జరిగిన ఉత్పత్తిని తెలియజేయుట.
9. దేశ వనరుల వినియోగ శక్తిని తెలియజేస్తుంది.

### GNP

1. దేశ సాధారణ జాతీయుల ద్వారా అందించిన అంతిమ వస్తు సేవల విలువ.
2. జి.డి.పి. తో పోల్చితే విశాల భావన.
3. భౌగోళిక ప్రాంతమునకు ప్రాధాన్యత ఉండదు.
4. దేశ సాధారణ జాతీయులు ప్రపంచ వ్యాప్తంగా అందించిన వస్తు సేవల విలువ అనగా విదేశీయులు అంతర్భాగము కాదు.
5. దేశీయ మరియు విదేశీ కారక ఆదాయముల మొత్తమునకు సమానం.
6. విదేశీ నికర కారక ఆదాయములు అంతర్భాగము.
7. నికర జాతీయ ఆదాయమును "జాతీయ ఆదాయం" అంటారు.
8. దేశ జాతీయుల ద్వారా లభించిన విలువను తెలియజేయుట.
9. దేశ జాతీయుల ఆదాయ శక్తిని తెలియజేస్తుంది.

## జాతీయ ఆదాయం(National Income)లో పరిగణించు, పరిగణించరాని అంశాలు :

**NNP@FC లో పరిగణించవలసిన ఆదాయములు**

1. భాటకం
2. వేతనం
3. వడ్డీలు (పెట్టుబడిపై చెల్లించిన)
4. లాభం
5. డివిడెండ్
6. డిబెంచర్లపై వడ్డీ
7. బోనస్
8. ప్రావిడెంట్ ఫండ్ జమ (సాంఘిక భద్రతాల చెల్లింపులు)
9. భీమా చెల్లిపులు (సాంఘిక భద్రతా చెల్లింపులు)
10. నూతన గృహ నిర్మాణం
11. బాండ్లపై వడ్డీలు
12. సబ్సిడీలు
13. ఖనిజ ఉత్పత్తులు
14. మత్స్య ఉత్పత్తులు
15. సెకండ్ హాండ్ వస్తువుల విక్రయంపై ఏజెంటుకు చెల్లించిన కమీషన్
16. వాటాల అమ్మకంపై బ్రోకర్ కు చెల్లించు కమీషన్/ఫీస్లు
17. డాక్టర్, లాయర్ ఫీజులు
18. MP/MLA / జడ్జిల జీతభత్యాలు
19. Imputed Rent (స్వంత స్థలం, భవనమునకు అద్దె)
20. Imputed Interest (స్వంత మూలధనంకు వడ్డీ

## NNP@FC లో పరిగణించరాని అంశాలు

1. వ్లన్ లు (బదిలీ చెల్లింపులు)
2. ఉపకారవేతనాలు (బదిలీ చెల్లింపులు)
3. గాలి వాటం లాభాలు
4. గుర్రపు పందాలు
5. లాటరీ, పేకాట
6. జూదం
7. చట్టవ్యతిరేక ఆదాయాలు
8. స్మగ్లింగ్
9. గృహవస్తువులు
10. గృహ సేవలు
11. బదిలీ చెల్లింపులు
12. రైతు ఆత్మహత్యలకు నగదు సహాయం
13. వాటాలు జారీ
14. ఋణాలు, డిబెంచర్లు, బాండుల జారీ
15. విదేశీ ఋణాలు
16. పరోక్ష పన్ను రాబడులు
17. ప్రత్యక్ష పన్ను రాబడులు
18. మధ్యరకం వస్తువుల విక్రయం
19. విరాళాలు, గ్రాంట్లు
20. Remittences (విదేశాల నుండి లభిస్తాయి)
21. ప్రభుత్వ ఋణాలపై చెల్లించిన వడ్డీ (Interest on Public Debt).

### నామమాత్రపు జాతీయాదాయం Vs వాస్తవిక జాతీయాదాయం

1. **ప్రస్తుత ధరల్లో జాతీయాదాయం:** ఒక సంవత్సరంలో ఉత్పత్తిచేసిన వస్తు సేవల సముదాయాన్ని ఆ సంవత్సరపు ధరల్లో తెలియజేస్తే ప్రస్తుత ధరల్లో జాతీయాదాయం అంటారు .ఇది వస్తుసేవల ద్రవ్యవిలువను తెలియజేస్తుంది .కాబట్టి దీనిని నామమాత్రపు జాతీయాదాయం అంటారు .ఇది వాస్తవిక వృద్ధి రేటును ప్రతిబింబించదు .ఎందుకంటే ధరల్లో మార్పును పరిగణనలోకి తీసుకోదు .
2. **నిలకడ ధరల్లో జాతీయాదాయం:** గతంలో ధరల పెరుగుదరలలో మార్పులు తక్కువగానున్న లేదా అస్థిరత లేని ఒక సంవత్సరాన్ని ఆధార సంవత్సరంగా గుర్తించి ,ప్రస్తుత సంవత్సర వస్తుసేవల ఉత్పత్తిని గుర్తించిన ఆధార సంవత్సర ధరల్లో తెలియజేస్తే దానిని నిలకడ ధరల్లో జాతీయాదాయం అంటారు .ఇది ధరల్లో మార్పును పరిగణనలోకి తీసుకుంటుంది .కాబట్టి ఇది వాస్తవిక వృద్ధిరేటును సూచిస్తుంది .దీనినే వాస్తవిక జాతీయాదాయం అంటారు .

**స్థూల జాతీయోత్పత్తి ద్రవ్యోల్బణం (GDP డిఫ్లేటర్):** స్థూల జాతీయోత్పత్తి (GDP) ద్రవ్యోల్బణం అనేది ఒక దేశంలో ఉత్పత్తి చేయబడిన అన్ని వస్తువులు మరియు సేవల ధరల పెరుగుదలను కొలిచే ఒక సూచిక. ఇది వినియోగదారుల వస్తువులు మరియు సేవల ధరలలో మార్పులతో పాటు పెట్టుబడి వస్తువులు మరియు ప్రభుత్వ రంగం వస్తువులు మరియు సేవల ధరలలో మార్పులను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది.

**GDP డిఫ్లేటర్**:GDP డిఫ్లేటర్ అనేది GDP ద్రవ్యోల్బణాన్ని లెక్కించడానికి ఉపయోగించే ఒక కొలత. ఇది ప్రస్తుత ధరలలో GDP విలువను మరియు స్థిర ధరలలో GDP విలువను పోల్చడం ద్వారా లెక్కించబడుతుంది. GDP డిఫ్లేటర్ ఒక సంవత్సరంలో ధరల పెరుగుదల శాతం లేదా ద్రవ్యోల్బణం శాతం యొక్క కొలతను అందిస్తుంది.

**ప్రాధాన్యత :**GDP ద్రవ్యోల్బణం ఒక దేశ ఆర్థిక వ్యవస్థ పనితీరును అర్థం చేసుకోవడానికి ముఖ్యమైనది. ఇది ద్రవ్యోల్బణం యొక్క సాధారణ స్థాయిని సూచిస్తుంది మరియు దేశం యొక్క ఆర్థిక విధానాల ప్రభావాన్ని అంచనా వేయడానికి సహాయపడుతుంది. అధిక GDP ద్రవ్యోల్బణం అంటే ధరలు వేగంగా పెరుగుతున్నాయని, ఇది ఆర్థిక వ్యవస్థలో ఒత్తిడిని కలిగిస్తుందని మరియు ప్రజల కొనుగోలు శక్తిని తగ్గిస్తుందని సూచిస్తుంది.

GDP డిఫ్లేటర్ = (నామమాత్రపు GDP / వాస్తవ GDP) * 100.

ఇక్కడ, నామమాత్రపు GDP అంటే ప్రస్తుత ధరలలో GDP, మరియు వాస్తవ GDP అంటే స్థిర ధరలలో GDP.

## జీడీపీ లెక్కింపు పద్ధతులు :

1. ఉత్పత్తి మదింపు - ప్రాథమికరంగం, Registered పరిశ్రమలు, పట్టణ నిర్మాణం
2. ఆదాయ మదింపు - సేవారంగం, Un Registered Industries / విద్యుత్/గ్యాస్/పరిశ్రమలకు నీటి సరఫరా
3. వ్యయ మదింపు - గ్రామీణ నిర్మాణరంగం

### 1. ఉత్పత్తి మదింపు పద్ధతి:

✶ సైమన్ కుజ్ నెట్స్ ఈ పద్ధతిని 'Product Service Method' అని పేర్కొన్నాడు.

✶ GDP ను GVA ఆధారంగా లెక్కింపు

✶ GVA = GVO - inputs

✶ ఈ క్రింది అంశాలను పరిగణించరాదు.

1. మధ్యరకం వస్తువులు (Unfinished Goods)
2. ఒకసారి పరిగణించిన వస్తువులు రెండవసారి పరిగణించరాదు.
3. Second hand వస్తువుల అమ్మకం
4. Shares /వాటాలు జారీ చేయుట
5. Debentures, Bondsజారీ చేయుట Etc

### 2. ఆదాయ మదింపు పద్ధతి:

✶ ఈ క్రింది ఆదాయాలను పరిగణించరాదు.

1. బదిలీ చెల్లింపులు
2. గాలి వాటా లాభాలు (Wind fall gains)
3. చట్టవ్యతిరేక మార్గాల ద్వారా ఆదాయాలు
4. ప్రత్యక్ష పన్నుల రాబడి వాడి ఉతాం
5. పరోక్ష పన్నుల రాబడి

✶ GDP = Domestic Factor incomes (DFI) లేదా

✶ GDP = R + W+ I + P + MI

✶ R- Rent - భాటకం

✶ W-Wages - వడ్డీలు

✶ I-Interest - లాభాలు

### 3. వ్యయాల మదింపు పద్ధతి :

✶ C = Consumption (ఒక ఆర్థిక సంవత్సర కాలంలో Domestic Sector ద్వారా అంతిమ వస్తుసేవలపై ఖర్చు చేసిన వ్యయం)

✶ I= Investment ఒక ఆర్థిక సంవత్సరం కాలంలో ప్రభుత్వ ప్రైవేటు రంగాలకు జమ

✶ G=Govt (ఒక ఆర్థిక సంవత్సర కాలంలో ప్రభుత్వం చేసిన వ్యయం)

✶ X= Exports (ఒక ఆర్థిక సంవత్సరకాలంలో ఎగుమతులు)

✶ M= Imports (ఒక ఆర్థిక సంవత్సర కాలంలో దిగుమతులు.

✶ గమనిక: అమెరికాలో అత్యంత ఆదరణ పొందిన పద్ధతి - వ్యయాల మదింపు పద్ధతి (జె.ఎం.కీన్స్ అభివృద్ధి చేశారు)

✶ గమనిక: ఒక ఆర్థిక వ్యవస్థలో అంతిమ వ్యయం చేయు రంగాలు 4:

1. గృహ రంగం (Household Sector)
2. వ్యాపార సంఘాలు (FIRMS)
3. ప్రభుత్వ వ్యయం (Government)
4. విదేశీ వర్తకం (Foreign Trade)

## జాతీయాదాయం లెక్కింపులో సమస్యలు :

రెండు రకాలు, అవి :

1. ఆచరణాత్మక సమస్యలు
2. భావనాత్మక సమస్యలు

### ఆచరణాత్మక సమస్యలు :

1. Duplication - ఒకసారి పరిగణించిన వస్తువులను రెండవసారి పరిగణించుట.
2. Barter System ద్రవ్యేతర రంగాలు విస్తృతంగా ఉండటంతో వస్తుసేవల విలువను నిర్ణయించుట కష్టము.
3. నేటికీ వ్యవసాయరంగంలో ఉత్పత్తి వినియోగానికి సంబంధించి శాస్త్రీయ పద్ధతి అందుబాటులో లేదు.
4. విస్తృతమైన Un Organised Sector ఉండుట వలన ఆ రంగంలోని వస్తుసేవల విలువలను శాస్త్రీయ పద్ధతిలో లెక్కించుట లేదు. (అంచనాల పద్ధతి ఉపయోగిస్తారు) .

Toppersnotes Unleash the topper in you

**భావనాత్మక సమస్యలు:**

1. ఆర్థికశాస్త్రంతో పాటుగా ఉద్భవించిన సమస్యలు
2. లాభాపేక్ష వ్యాపారకోణం లేని గృహవస్తుసేవల విలువను జిడిపిలో పరిగణించరాదు. కానీ ఇండియా వంటి దేశాలలో విస్తృతంగా ఈ సేవలు ఉండుట వలన పరిగణించకపోవడంతో జిడిపి తక్కువగా ఉందని ఒక వాదన కలదు.
3. Base Year తప్పనిసరిగా ఉపయోగించాలి. అయితే Base Year ను ఏ విధంగా ఎంపిక చేయాలో అను అంశంపై వివాదాలున్నాయి. Base Year మార్చితే వృద్ధిరేటు కూడా మారుతుంది. Base Year తరువాత ఉత్పత్తి చేసిన నూతన వస్తువు ధరలు లభించుట ఒక సమస్య...

**తలసరి ఆదాయం (Per Capita Income):** తలసరి ఆదాయం అనేది ఒక దేశం లేదా ప్రాంతంలోని మొత్తం ఆదాయాన్ని ఆ ప్రాంతంలోని జనాభాతో భాగించగా వచ్చేది.

తలసరి ఆదాయం = మొత్తం ఆదాయం / జనాభా.

**2023-24 ఆర్థిక సంవత్సరం:** తలసరి ఆదాయం దాదాపు రూ. 2.12 లక్షలు లేదా $2,500.

**2024-25 ఆర్థిక సంవత్సరం:** అంచనా వేసిన తలసరి ఆదాయం రూ. 2.4 లక్షలు (సుమారు $2,880).

**వైయక్తిక ఆదాయం (PI):** ఒక కుటుంబానికి వివిధ మార్గాలు నుంచి లభించే మొత్తం ఆదాయం వైయక్తిక ఆదాయం.జాతీయ ఆదాయంలో కార్పొరేట్ లాభాలు, లాభాలపై పన్నులు ,సాంఘిక భద్రతవిరాళాలు మినహాయించి కుటుంబాలకు లభించిన బదిలీ చెల్లింపులు కలపాలి .

వైయక్తిక ఆదాయం=NI-(Corporate profit +Social insurence contribution )+Transfer payments.

**వ్యయార్హ ఆదాయం (DPI):** వైయక్తిక(వ్యష్టి) **ఆదాయం** నుంచి వ్యష్టి పన్నులను మినహాయించగా లభించేదే వ్యయార్హ **ఆదాయం**. వ్యక్తి వినియోగానికి ,పొదుపు చేయడానికి ఉపయోగపడే ఆదాయం వ్యయార్హ ఆదాయం అంటారు.

**వ్యయార్హ** ఆదాయం=వైయక్తిక ఆదాయం-వ్యక్తిగత పన్నులు లేదా వినియోగం +పొదుపు

**తలసరి ఆదాయ వృద్ధిరేటు :**

తలసరి ఆదాయ పెరుగుదల రెండు అంశాలపై ఆధారపడి ఉంటుంది.

ఎ) జాతీయాదాయ పెరుగుదల

బి) జనాభా తరుగుదల

**జాతీయాదాయం - లెక్కల ప్రాధాన్యత:**

- ★ జాతీయాదాయ గణనలో ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రపంచంలోని అన్ని దేశాలలో ప్రతి సం॥ ఈ జాతీయాదాయ గణనచేస్తారు. ఎందుకనగా ఇందులో అనేక ప్రయోజనాలున్నాయి. జాతీయాదాయం అంచనాల వలన కింద పేర్కొన్న ప్రయోజనాలుకలుగుతాయి.
- ★ ఏ దేశం ఆర్థికవృద్ధి అయినా ఆ దేశ జాతీయాదాయ, తలసరి ఆదాయంతో కొలుస్తారు. ఒక దేశం ఆర్థిక ప్రగతి ఆదేశ స్థూల జాతీయోత్పత్తి, తలసరి స్థూల జాతీయోత్పత్తి వృద్ధిరేట్లు సూచిస్తాయి.
- ★ జాతీయాదాయ అంచనాలు ప్రపంచంలో ఒక దేశ ఆర్థికాభివృద్ధి ర్యాంకును నిర్ణయించడంలో సహాయపడుతుంది. వివిధ దేశాల తలసరి స్థూల జాతీయోత్పత్తిని పోల్చడం ద్వారా ప్రపంచ బ్యాంకు వాటిని అభివృద్ధి చెందుతున్న దేశాలు, చెందిన దేశాలుగా విభజిస్తుంది.
- ★ స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగాలయిన వ్యవసాయం, పరిశ్రమలు సేవల వాటాలను పోల్చడం ద్వారా వాటి పనితీరు ప్రాధాన్యత తెలుస్తుంది.
- ★ ఆర్థిక ప్రణాళికల లక్ష్యాలను నిర్ణయించేందుకు GNP వృద్ధిరేటు, తలసరి GNP వృద్ధిరేటు, వివిధ రంగాల వృద్ధిరేట్లు అవసరం అవుతాయి.
- ★ జాతీయాదాయ అంచనాలు, జాతీయాదాయంలోని వివిధ రంగాల పాత్ర దేశంలోని ఆర్థిక విధానాలైన వ్యవసాయ విధానం, వేతన విధానం, పారిశ్రామిక విధానం, విదేశీ వ్యాపార విధానాలకు ఆధారాలుగా ఏర్పడతాయి.
- ★ తలసరి ఆదాయం దేశంలోని ప్రజల జీవన ప్రమాణాన్ని నిర్ణయించే ప్రధాన కారకంగా ఉంటుంది. ఇది మానవ వనరుల అభివృద్ధి సూచికను లెక్కగట్టడానికి ఉపయోగించే ప్రధానమైన సూచికగా తీసుకుంటారు.

## GDP నూతన లెక్కింపు పద్ధతి :

- ✶ 2008 SNA (System of National Accounts)విధానమును ఐక్యరాజ్యసమితి, వరల్డ్ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి యూనియన్ కమీషన్, OECD దేశాలు జాతీయ ఆదాయ గణాంకాలలో ఉపయోగించాలని నిర్ణయించడం జరిగింది.
- ✶ (2015) CSO నూతన విధానమును ప్రవేశపెట్టింది. నూతన విధానంతో ఈ క్రింది అంశాలను పరిగణిస్తున్నారు. అనగా గతంలో పరిగణించని అనేక అంశాలు నూతన విధానంతో అంతర్భాగమవుతున్నాయి.
  1. 2010 వ్యవసాయ సెన్సస్ డేటా పరిగణిస్తున్నారు.
  2. 2012 పశుగణాల సెన్సస్ పరిగణిస్తున్నారు.
  3. పశుమాంసంతో పాటు అనుబంధ ఉత్పత్తుల విలువను కూడా పరిగణిస్తారు.

**నూతన విధానంలో ప్రధాన మార్పులు :**

**పాత విధానం**

1. Factor Cost ఆధారంగా
2. ఉత్పత్తిని 'ఉత్పత్తిదారుని' కోసం అనగా ఉత్పత్తి సంస్థ కోణంలో లెక్కిస్తారు.
3. Basic Price విధానము లేదు
4. లెక్కించు విధానము సాంప్రదాయ కోణంలో కలదు
5. ఆధార సంవత్సరం 2004-05
6. వస్తుసేవలు లెక్కించు విధానము పరిమితము. ఫ్యాక్టరీ చట్టము, వార్షిక పరిశ్రమల సర్వే ఆధారంగా పారిశ్రామిక ఉత్పత్తుల విలువ లెక్కించేవారు. అవ్యవస్థీకృత రంగ వస్తు, సేవలు పరిగణించుటలో అనేక లోపాలు కలవు.
7. వ్యవసాయం, పశుసంపద, స్టాక్ మార్కెట్, ఇతర ఆర్థిక సేవలు పరిగణించు వస్తు, సేవలు పూర్తి వివరాలు సేకరించుటలేదు.
8. GDP @FC ఆధార సంవత్సరంను వాస్తవిక దేశీయ ఉత్పత్తి అంటారు. (Real GDP)

**నూతన విధానం**

1. స్థిర మార్కెట్ ధరల ఆధారంగా లెక్కిస్తారు.
2. ఉత్పత్తిని 'అంతిమ వినియోగదారుడు' అనగా వినియోగ కోణంలో లెక్కిస్తారు.
3. Basic Price భావన కలదు
4. అంతర్జాతీయ, ఆధునిక లెక్కింపు విధానము అనుసరించారు.
5. ఆధార సంవత్సరం 2011-12
6. వస్తుసేవలు లెక్కించు విధానము పరిధి విస్తృతముగా కలదు. ఫ్యాక్టరీ చట్టముతో పాటు కేంద్ర కార్పోరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం దేశంలోని ప్రతీ కంపెనీ యం.సి.ఏ 21 ఫారమ్ ద్వారా వివరాలు తెలియజేయును. యం.సి.ఏ21 వివరాలను జిడిపిలో పరిగణిస్తారు.
7. వ్యవసాయం, పశుసంపద, స్టాక్ మార్కెట్, ప్రావిడెంట్ ఫండ్, ఇతర ఆర్థిక సేవలను మరింత విస్తృతంగా సేకరిస్తున్నారు. ఉదా : SEBI, PFRDI, పశుఅనుబంధ ఉత్పత్తులు.
8. GDP@CMP ను వాస్తవిక దేశీయ ఉత్పత్తి అంటారు. (Real GDP or Headline GDP అంటారు).

**జీడీపీ ఆధార సంవత్సరం** :జాతీయాదాయాన్ని మొట్టమొదటిగా 1948-49 ధరల్లో లెక్కించారు.తరువాత 1960-61,1970-71,1980-81,1993-94,1999-20,2004-05 ప్రస్తుతం 2011-12ధరల్లో లెక్కిస్తున్నారు .

**జీడీపీ ఆధార సంవత్సరం మార్పు :** స్థూల దేశీయోత్పత్తి (GDP) సంకలనానికి ఆధార సంవత్సరాన్ని 2011-12 నుండి 2022-23 వరకు నవీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కొత్త డేటా వనరులను గుర్తించడానికి మరియు సవరించిన సిరీస్‌లో జాతీయ ఖాతాల గణాంకాలను సంకలనం చేయడానికి పద్ధతిపై సలహా ఇవ్వడానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు, రిజర్వ్ బ్యాంక్ ఇండియా, విద్యాసంస్థలు మరియు పరిశోధకుల ప్రతినిధులతో కూడిన జాతీయ ఖాతాల గణాంకాలపై సలహా కమిటీ (ACNAS) ఏర్పాటు చేయబడింది.2024లో, GDP డేటా కోసం ఆధార సంవత్సరాన్ని నిర్ణయించడానికి MoSPI 26 మంది సభ్యుల సలహా కమిటీని జాతీయ ఖాతాల గణాంకాలపై ఏర్పాటు చేసింది.బిశ్వనాథ్ గోల్డార్ దాని ఛైర్మన్‌గా నియమితులయ్యారు.GDP కోసం, కొత్త సిరీస్ ఫిబ్రవరి 27, 2026న విడుదల కానుంది, ఆర్థిక సంవత్సరం 2022-23 బేస్ సంవత్సరంగా ఉంటుంది.

అదేవిదంగా IIP కోసం (ప్రస్తుత బేస్ సంవత్సరం 2011-12), 2022 -23 తాత్కాలికంగా సవరించిన బేస్‌గా గుర్తించబడింది. సవరించిన బేస్‌పై IIP 2026-27 నుండి విడుదల చేయబడుతుంది.

CPI కోసం, 2024ని ఐటెమ్ బాస్కెట్‌గా సవరించిన బేస్ సంవత్సరంగా గుర్తించారు మరియు 2023-24లో నిర్వహించిన NSO యొక్క గృహ వినియోగదారుల వ్యయ సర్వే (HCES) ఆధారంగా అంశాల వెయిటేజ్ నిర్ణయించబడుతుంది.కొత్త CPI సిరీస్ 2026 మొదటి త్రైమాసికం నుండి ప్రచురించబడుతుందని భావిస్తున్నారు.ఇది నెలవారీగా ప్రచురించబడుతుంది, ప్రస్తుత బేస్ సంవత్సరం: 2012 (2024 కు సవరించబడుతుంది).

**భారతదేశ వృద్ధిరేటు తగ్గుటకు కారణములు :**

- ✶ కరోనా వలన ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక ప్రగతి క్షీణించెను.
- ✶ చైనా, అమెరికాల మధ్య వాణిజ్య యుద్ధం వలన ప్రపంచ వర్తకం దెబ్బతిని ప్రపంచ ఉత్పత్తి, వృద్ధిరేటు క్షీణించాయి.
- ✶ రష్యా-ఉక్రెయిన్ మధ్య యుద్ధం ప్రపంచ చమురు ధరలు పెరుగుటకు కారణం.
- ✶ ఆర్థిక సర్వే అంచనాలు ఒక బారెల్ ముడిచమురు 75 డాలర్లుగా భావించి ఆర్థిక అంచనాలు లెక్కించింది. కాని ప్రస్తుతం ఒక బారెల్ 86 డాలర్లు. అధిక ధరల వలన ద్రవ్యోల్బణ రేటు పెరిగి, జిడిపి వృద్ధిరేటు క్షీణించవచ్చు.
- ✶ విదేశీ సంస్థాగత మదుపుదారుల పెట్టుబడులు క్షీణించాయి. డాలరుతో పోల్చితే రూపాయి విలువ క్షీణించుట గమనించాలి.
- ✶ అత్యంత అభివృద్ధి చెందిన దేశాల వృద్ధిరేటు మందగమనం భారతదేశ ఎగుమతులపై ప్రభావం కలిగించింది.
- ✶ Investment తగ్గుదల దేశ వృద్ధిరేటును ప్రభావితం చేస్తుంది.
- ✶ గమనిక : ఆర్థిక సర్వే ప్రకారం భారత ఆర్థికవ్యవస్థ కోవిడ్ ప్రభావం నుండి పూర్తిగా కోలుకున్నట్లు పేర్కొనడం జరిగింది.

## స్థూల జాతీయోత్పత్తి విభాగాలు (Components of GDP):

భారతదేశ జాతీయాదాయ గణాంకాలు అంచనా వేయుటకు అనేక విభాగాల వార్షిక విలువలను పరిగణలోకి తీసుకుంటారు. స్థూల జాతీయోత్పత్తి 7 విభాగాల మొత్తం విలువగా చెప్పవచ్చు. అవి: 2020-21 గణాంకాల ప్రకారం

1. ప్రైవేటు అంత్యవినియోగ వ్యయం (PFCE) - జిడిపిలో వాటా 58.8%
2. ప్రభుత్వ అంత్యవినియోగ వ్యయము (GFCE) - జిడిపిలో వాటా 12.5%
3. స్థూల స్థిర మూలధన కల్పన (GFCF) - జిడిపిలో వాటా 27.1%
4. నిల్వల్లో మార్పులు (CIS)
5. ఇతరత్రా విలువైనవి
6. ఎగుమతి - దిగుమతుల శేషం (X-M) Goods and Services Trade - జిడిపిలో వాటా -0.5%
7. ఇతర వ్యత్యాసాలు.

**కోవిడ్-19 ప్రభావం :**

- ✶ కోవిడ్-19 వలన ప్రకటించిన 'లాక్డౌన్' కారణంగా ప్రవాహములను పూర్తిగా నిలిపివేయుట వలన ఆర్థిక వ్యవస్థ ఊహించని ఒడిదుడుకులకు లోనైంది.
- ✶ N.S.O నివేదిక ప్రకారం ఏప్రిల్ నుండి జూన్, 2020 మధ్యకాలంలో ఋణాత్మకంగా - 23.9% వృద్ధిరేటు క్షీణించెను.
- ✶ వ్యవసాయ వృద్ధిరేటు + 3.4% (ధనాత్మక వృద్ధి)
- ✶ పారిశ్రామిక వృద్ధిరేటు 39.3% ( ఋణాత్మకం)
- ✶ తన సేవారంగ వృద్ధిరేటు 20 - 20.6% (ఋణాత్మకం)
- ✶ ఇంగ్లాండ్ వృద్ధిరేటు 21.7%, ఫ్రాన్స్ - 18.9%, ఇటలీ - 17.7%, అమెరికా -9.1% వృద్ధి క్షీణించింది.
- ✶ 40 సంవత్సరాల తరువాత ఇండియా వృద్ధిరేటు ఋణాత్మకముగా నమోదు.